# క్యాన్సర్‌పై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

రేపల్లె: ప్రస్తుత తరుణంలో పొగాకు మందులు, గుట్కాల వల్ల ఎక్కువ యువకుల్లో క్యాన్సర్ వస్తుందని అమెరికాకు చెందిన డాక్టర్ జగదీష్ అన్నారు. బుధవారం ఎంసీపీ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. స్త్రీలలో 50 సంవత్సరాలు దాటిన వారికి ఎక్కువగా క్యాన్సర్ వస్తుందని, ముందుగా గుర్తించి వైద్యం చేస్తే తగ్గే అవకాశం వుందని తెలిపారు. మహిళల్లో చెస్ట్, గొంతు క్యాన్సర్ వస్తుందని, అనుమానం కలిగితే వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. అనంతరం క్యాన్సర్ వ్యాధిపై ప్రొజెక్టర్ ద్వారా మహిళలకు అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో డాక్టర్ ప్రకాశరావు, డాక్టర్ ఎన్‌బి రాజేంద్ర ప్రసాద్, సీడీపీవో అనూరాధ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.





క్యాన్సర్‌ను తెలుసుకునే విధానాన్ని ప్రొజెక్టర్ ద్వారా అవగాహన చేస్తున్న డాక్టర్ జగదీష్, సదస్సులో పాల్గొన్న మహిళలు తదితరులు

13-6-2013